RNI. No. TELTEL /2022/ 89348

మన వార్తలు.. మన సమాచారం.. మన విశేషాల మాగాణ.. మన..

# తెలంగాణ అవతరణ

ఆత్మ గౌరవ అక్షర సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 4 సంచిక : 123 | పెద్దపల్లి | ఎడిటర్ : పి. రామకృష్ణ | శనివారం, మే.2, 2026 | పేజీలు : 8 | వెల : రూ. 5/-



## ఓఆర్ఆర్‌పై ఘోర ప్రమాదం:

# ఆరుగురు దుర్మరణం



శంషాబాద్: రంగారెడ్డి జిల్లా శంషాబాద్ వద్ద గల ఔటర్ రింగ్ రోడ్ పై శుక్రవారం మధ్యాహ్నం ఒక భీకరమైన రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ విషాద ఘటనలో ఒకే కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరి కొందరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల సమాచారం ప్రకారం.. ఓఆర్ఆర్ ఎగ్జిట్-16 సమీపంలో రోడ్డు పక్కన ఆగివున్న ఒక లారీని, వేగంగా వచ్చిన కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఢీకొట్టిన వేగానికి కారు లారీ వెనుక భాగంలోకి దూసుకుపోయి ఇరుక్కుపోయింది. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది. లోపల ఉన్న ఐదుగురు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మరణించారు.

మృతుల్లో చిన్నారులు ఉన్నట్లు సమాచారం.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, లారీ కింద చిక్కుకున్న కారును బయటకు తీసేందుకు సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అతివేగమే ప్రమాదానికి కారణమా? లేదా డ్రైవర్ నిద్రమత్తులో ఉన్నారా? అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. మృతుల వివరాలను సేకరించి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించే పనిలో ఉన్నారు.

## భారీగా పెరిగిన కమర్షియల్

# గ్యాస్ సిలిండర్ ధర

ఢిల్లీ, మే1 : పశ్చిమాసియా ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ పరిణామాల ప్రభావం భారత్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా వాణిజ్య అవసరాల కోసం ఉపయోగించే 19 కిలోల ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధర భారీగా పెరిగింది. దీంతో హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, బేకరీలు వంటి వ్యాపారాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా రూ.993 పెంచింది. ఈ పెంపుతో హైదరాబాద్‌లో కమర్షియల్ సిలిండర్ రేటు రూ.3,315కు చేరింది. ఢిల్లీలో 19 కిలోల సిలిండర్ ధర రూ.3,071కి చేరుకుంది. ఢిల్లీలో వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధర గతంలో రూ. 2,078.50 ఉండేది. అదేవిధంగా, ముంబైలో వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.2,031 నుంచి రూ. 3,024కు పెరిగింది. ఇక 5 కిలోల సిలిండర్ ధర రూ.914.50కి పెరిగింది. ముఖ్యంగా పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ప్రారంభమైన ఫిబ్రవరి 28 నుంచి 19 కేజీల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరలను మూడుసార్లు పెంచింది కేంద్రం. మొదట మార్చిలో రూ.144 పెరగగా, ఏప్రిల్ 1న దాదాపు రూ.200 మేర పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరలు పెరగడం, సరఫరా ఇబ్బందులు, పశ్చిమాసియా ప్రాంతంలో యుద్ధ పరిస్థితులు వంటి అంశాలు ఈ పెంపునకు ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. వాణిజ్య సిలిండర్ ధరలు భారీగా పెరిగినా.. గృహ వినియోగానికి ఉపయోగించే ఎల్పీజీ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులు లేవని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో సాధారణ ప్రజలకు కొంత ఊరట లభించింది. గృహ వినియోగ సిలిండర్ ధరలను స్థిరంగా ఉంచడం ద్వారా ప్రజలపై ఆర్థిక భారం పడకుండా కేంద్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇదిలా ఉండగా.. పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలు కూడా యథాతథంగా ఉన్నాయి. మరోవైపు, విమానయాన రంగానికి పెద్ద ఊరటనిస్తూ దేశీయ విమానయాన సంస్థలకు(షెడ్యూల్డ్ కార్యకలాపాలు) ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరల్లోనూ కేంద్రం ఎలాంటి మార్పులు చేయలేదు.



## ఫోన్ ట్యాపింగ్ కేసు

# దర్యాప్తు చివరి దశలో ఉంది..

### డీజీపీ సీవీ ఆనంద్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్,మే 01:** స్టేట్ డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్ మీడియాతో మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచిన సీఎం రేవంత్ రెడ్డితో పాటు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ పోలీసింగ్‌ను దేశంలోనే నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. విప్లవాత్మక మార్పులతో ఇప్పటికే తాము అగ్రస్థానంలో ఉన్నామని, పోలీసింగ్ వ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ని తీసుకువస్తామని వెల్లడించారు. ముఖ్యంగా ఉమెన్ సేఫ్టీ, చైల్డ్, హ్యూమన్ ట్రాఫికింగ్ మరియు డ్రగ్స్ దందాపై ప్రత్యేక ఫోకస్ పెడతామని ఆయన అన్నారు. పెరుగుతున్న నేరాల స్వరూపానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత వేగంగా వినియోగించి, ప్రజలకు త్వరితగతిన సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. నక్సలైట్ల నిర్మూలన కోసం ఏర్పాటైన



గ్రేహౌండ్స్ మరియు ఎస్ఐబీ (రా×దీ) విభాగాలను సరైన రీతిలో ఉపయోగించుకుంటామని తెలిపారు.

## కమర్షియల్

# గ్యాస్ ధరలు పెంపు..

### కేంద్రంపై విరుచుకుపడ్డ మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,మే 01:**కేంద్ర ప్రభుత్వం కమర్షియల్ గ్యాస్ ధర పెంచడంపై రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఇది సామాన్యుడిపై పెనుభారం మోపే నిర్ణయం అని ఆయన దుయ్యబట్టారు. 19 కేజీల గ్యాస్ ధరను 993 రూపాయలకు అంటే సుమారు 1000 రూపాయలకు పెంచడంపై శుక్రవారం రోజు ఆయన తీవ్రస్థాయిలో స్పందించారు. ఒక్కసారిగా 30 నుండి 35 శాతం పెంచడంతో హోటళ్లు, కేఫ్‌లు రెస్టారెంట్లతో సహా చిన్న తరహా వీధి వ్యాపారులపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికలు ముగిసిన 24 గంటలు పూర్తి కాగానే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన ఎద్దేవా చేశారు. ముమ్మాటికీ ఇది ప్రజలను మోసం చేసేందుకే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని పశ్చిమ బెంగాల్ ఎన్నికలు పూర్తి కాంగానే కమర్షియల్ గ్యాస్ ధర పెంచడం అంటే సామాన్యులను మోసం చేయడమే నని ఆయన విమర్శించారు. కేంద్రం పెంచిన ధరలతో 19 కేజీల గ్యాస్ ధర మూడువేలకు మించి పోయిందన్నారు. కమర్షియల్ గ్యాస్ ధర పెంపుతో సామాన్యుల జీవన ప్రమాణాలపై కోలుకోలేని దెబ్బ పడుతుందని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ధరల పెంపు నిర్ణయాన్ని ఉప సంహారించుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.



## రూ.993 పెరిగిన వాణిజ్య సిలిండర్ ధర...

# తీవ్రంగా స్పందించిన రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ,మే 01:**వాణిజ్య సిలిండర్ ధరలు భారీగా పెరిగిన విషయం తెలిసిందే. ఈ ధరల పెంపుపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. కేవలం మూడు నెలల్లోనే వాణిజ్య సిలిండర్ ధరను 81 శాతం పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాణిజ్య సిలిండర్ ధరను ఒక్కరోజులోనే రూ.993 పెంచారని, ఇది కచ్చితంగా ఎన్నికల బిల్లు అని ఎద్దేవా చేశారు. ఎన్నికల తర్వాత ధరలు పెరుగుతాయని తాను ముందే హెచ్చరించానని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అందుకు నిదర్శనమే నేడు వాణిజ్య సిలిండర్ ధర పెంపు అని తెలిపారు. రూ.993 పెరగడమంటే, ఇది ఒకరోజులో నమోదైన అతిపెద్ద పెరుగుదల అని ఆయన అన్నారు. ఫిబ్రవరి నెల నుంచి ఇప్పటి వరకు ధర రూ.1,380 పెరిగిందని ఆరోపించారు. అంటే గత మూడు నెలల కాలంలో 81 శాతం పెరుగుదల నమోదైనట్లు చెప్పారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు పెరగడం వల్ల ఈ ప్రభావం చిన్న చిన్న వ్యాపారులపై తీవ్రంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. టీ దుకాణాలు, చాయ్-టిఫిన్ డబ్బాలు, హోటళ్లు, బేకరీలు, మిఠాయి దుకాణాలు తదితర వాటిపై ప్రభావం పడుతుందని అన్నారు. తద్వారా ఇది సామాన్యులకు కూడా భారంగా మారుతుందని అన్నారు. నేటి ధరల పెంపుతో 19 కేజీల వాణిజ్య సిలిండర్ రూ.3 వేలకు పైగా ధర పలుకుతోంది.

## చలాన్ల పేరుతో వాహనాల

# సీజ్‌పై కోర్టు ఆగ్రహం

### - హోమ్ సెక్రటరీ, డీజీపీకి నోటీసులు జారీ-కోర్టు ఉత్తర్వులు అమలు కాలేదా? అధికారులపై ప్రశ్నలు-తదుపరి విచారణ వచ్చే నెల 19కు వాయిదా

**హైదరాబాద్,మే 01:**వాహనాలపై పెండింగ్ చలాన్లు ఉన్నాయనే నెపంతో వాహనాలను సీజ్ చేయడంపై తెలంగాణ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. పెండింగ్ చలాన్లు ఉంటే వాహనాలను సీజ్ చేయవద్దని గతంలోనే హైకోర్టు స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, వాటిని బేఖాతరు చేస్తూ పోలీసులు ఇంకా వాహనాల సీజింగ్ ప్రక్రియను కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో, కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి వాహనాన్ని సీజ్ చేసిన ఉదంతంపై ఒక బాధితుడు హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశాడు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయస్థానం, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాష్ట్ర హోమ్ సెక్రటరీ, డీజీపీ, ట్రాఫిక్ అదనపు సీపీ , రవాణా శాఖ కమిషనర్‌లకు నోటీసులు జారీ చేసింది. గతంలో కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయడంలో అధికారుల వైఫల్యంపై వివరణ కోరిన హైకోర్టు, ఈ కేసు తదుపరి విచారణను వచ్చే నెల 19వ తేదీకి వాయిదా వేసింది. తాజా పరిణామాలతో చలాన్ల వసూళ్ల పేరుతో వాహనదారులను ఇబ్బంది పెడుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది.



# విశాఖ ఉక్కుకు మరో భారీ ఊరట..

## రూ. 8,097 కోట్ల అదనపు ప్యాకేజీకి కేంద్రం సిద్ధం!

విశాఖ :ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కి, ప్రస్తుతం నిలకడగా కొనసాగుతున్న విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రెండో విడత ఆర్థిక ప్యాకేజీని ప్రకటించనుంది. గత ఏడాది అందించిన రూ. 11,440 కోట్ల సాయానికి అదనంగా, ఇప్పుడు మరో రూ. 8,097 కోట్ల ఆర్థిక సాయం అందించేందుకు కేంద్ర ఉక్కు శాఖ రంగం సిద్ధం చేసింది. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి ఈ ప్యాకేజీకి సంబంధించిన ఫైల్‌ను ఇప్పటికే క్లియర్ చేశారు. ఇప్పటికే ఈ ప్రతిపాదనను ఆర్థిక శాఖ ఆమోదం కోసం పంపించారు. ఆర్థిక శాఖలోని వ్యయ విభాగం దీనికి పచ్చజెండా ఊపిన వెంటనే, ఈ అంశం తుది ఆమోదం కోసం కేంద్ర మంత్రివర్గం ముందుకు వెళ్లనుంది. తొలి దశలో అందించిన సాయం తరహాలోనే, ఈ రూ. 8,097 కోట్లను కూడా ఈక్విటీ రూపంలోనే సమకూర్చాలని కేంద్రం నిర్ణయించింది. దీనివల్ల ప్లాంట్‌పై రుణ భారం పడకుండా, మూలధనం పెరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిపిన సంప్రదింపులతో తొలి దశలో రూ. 11,440 కోట్ల ప్యాకేజీ అందింది. ఇందులో రూ. 10,300 కోట్లు ఈక్విటీగా, మిగిలిన రూ. 1,140 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ రుణాల రూపంలో అందాయి. ప్రస్తుతం విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు అందుబాటులోకి రావడంతో కార్యకలాపాలు ఊపందుకున్నాయి.

ఉక్కు ఉత్పత్తి, అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. ఈ పురోగతి దీర్ఘకాలం పాటు కొనసాగాలంటే అదనపు నిధుల అవసరం ఉందని గుర్తించిన కేంద్రం, ఈ రెండో దశ ప్యాకేజీ ద్వారా ప్లాంట్‌ను పూర్తిస్థాయి లాభాల బాటలోకి తీసుకురావాలని భావిస్తోంది.




# విమాన ప్రయాణాలు మరింత ప్రియం?

విదేశీ ప్రయాణికులకు చేదు వార్త. అంతర్జాతీయ విమానయాన సంస్థల కార్యకలాపాలపై భారం పడనుంది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఇంధన ధరల అస్థిరత, ఇరాన్ యుద్ధ సంక్షోభం ప్రభావంతో విమాన ఇంధనం (ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ - ఏటీఎఫ్) ధరలను శుక్రవారం మరో 5 శాతం పెంచుతూ చమురు మార్కెటింగ్ సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. వరుసగా రెండో నెల కూడా ధరలు పెరగడం అంతర్జాతీయ విమానయాన రంగాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. దేశంలో ఏటీఎఫ్ ధరలకు బెంచ్‌మార్క్‌గా నిలిచే ఢిల్లీలో అంతర్జాతీయ విమానయాన సంస్థలకు ధర కిలోలీటరుకు 76.55 డాలర్లు పెరిగింది. దీనితో కొత్త ధర కిలోలీటరుకు రూ.1,511.86 డాలర్లకు చేరింది. ప్రభుత్వ రంగ చమురు సంస్థలు తీసుకున్న ఈ తాజా నిర్ణయం కేవలం అంతర్జాతీయ విమానయాన సంస్థలు, విదేశీ క్యారియర్లకు మాత్రమే వర్తిస్తుంది. దేశీయ విమానయాన సంస్థలకు ఏటీఎఫ్ ధరల్లో ఎలాంటి మార్పు చేయలేదు. విమానయాన రంగంపై భారాన్ని తగ్గించే ఉద్దేశంతో దేశీయ సంస్థల ధరలను నియంత్రిత పద్ధతిలో ఉంచుతున్నట్లు పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ఇరాన్ యుద్ధ సంక్షోభం కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు పెరగడం ఏటీఎఫ్ రేట్లపై నేరుగా ప్రభావం చూపుతోంది. ఇంధన ధరల పెరుగుదల వల్ల కలిగే పూర్తి భారాన్ని ఒకేసారి వినియోగదారులపై పడకుండా చమురు సంస్థలు ఈ విధానాన్ని అనుసరిస్తున్నాయి.

# సంపాదకీయం

## స్వదేశీ ప్రచారం

శక్తివంతమైన, అభివృద్ధి చెందిన భారత్‌కు.. స్వయంసమృద్ధి చెందిన భారతదేశమే పునాది. రక్షణ, సాంకేతికత, ఇంధన, అంతరిక్షంతో పాటు తయారీ రంగాల్లో పురోగతి 2047 నాటికి



మనల్ని అభివృద్ధి చెందిన భారత్‌గా నిలుపుతుంది'ఇటీవల 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి కార్యక్రమాలను నొక్కిచెబుతూ చేసిన వ్యాఖ్యలివి. యువత స్వదేశంలోనే జెట్ ఇంజిన్లు, సెమీకండక్టర్ చిప్స్, ఇతర సాంకేతిక ఉత్పత్తులను అభివృద్ధి చేయాలని కోరుతున్నా. తద్వారా మనం స్వయంసమృద్ధి సాధించగలం'' అని అన్నారు. స్వయంసమృద్ధి అంటే, కేవలం దేశానికే పరిమితం కాదని.. ఇతర దేశాలతో పరస్పర సహకారం కొనసాగిస్తూ శక్తిసామర్థ్యాలను, స్వయంప్రతిపత్తిని పెంపొందించుకోవడమని కూడా అన్నారు. కార్లు, ఫోన్ల తయారీ నుంచి వస్త్రాలు, ఆహార భద్రత వరకూ భారత్ గత కొన్నేళ్లుగా అద్భుతమైన పురోగతి సాధించింది. అయితే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో గందరగోళ పరిస్థితులు, భారత్‌పై అమెరికా 50 శాతం సుంకాల విధింపు వంటి వాటి కారణంగా, 'స్వదేశీ' ప్రచారం ఊపందుకుంటోంది. వ్యవసాయం, మైనింగ్, ఇనుము, ఉక్కు, వాహనాల విడిభాగాలు, పారిశ్రామిక యంత్రాలు, ఫర్నిచర్, తోలు, పాదరక్షల తయారీ, దేశీయ రక్షణ రంగ ఉత్పత్తులు, ఐటీ, ఇతర డిజిటల్ సేవల రంగాల్లో భారత్ స్వావలంబన సాధించింది. కానీ, ఇంకా విదేశీ ముడి పదార్థాలు, టెక్నాలజీ, రీసర్చ్‌పై ఆధారపడిన అనేక రంగాలున్నాయి. మొబైల్ ఫోన్లు, అత్యాధునిక ఎలక్ట్రానిక్ పరికరాల తయారీకి అవసరమైన సెమీకండక్టర్ చిప్స్ వంటి హైటెక్ ముడి వస్తువులను భారత్ దిగుమతి చేసుకుంటోంది. అంతేకాకుండా.. చైనా సాంకేతిక నైపుణ్యం, సరసమైన ధరల కారణంగా భారత్ ఈ వస్తువుల కోసం చైనాపై ఎక్కువగా ఆధారపడుతోంది. ఈ సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ రంగంలో స్వావలంబన సాధించే దిశగా భారత్ ఇప్పటికే విధానపరమైన నిర్ణయాల విషయంలో చొరవ తీసుకుంది. మేక్ ఇన్ ఇండియా, ఇండియా సెమీకండక్టర్ మిషన్, ప్రొడక్ట్ లింక్డ్ ఇన్సెంటివ్ వంటి స్కీముల ద్వారా భారత్‌లో సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తికి అనువైన వాతావరణాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ముడి పదార్థాలు/వస్తువుల లభ్యత గురించి ఎలిస్టా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ సీఎండీ సాకేత్ గౌరవ్ మాట్లాడుతూ, "మేం స్మార్ట్ టీవీలను తయారుచేస్తాం. వాటిలో వినియోగించే ముఖ్యమైన విడిభాగాలను విదేశాల నుంచి దిగుమతి చేసుకోవా మా ఉత్పత్తులలో వినియోగించే అనేక భాగాలను ఇప్పటికీ దిగుమతి చేసుకుంటున్నాం. అవి భారత్‌లో తయారవడం లేదు" అని చెప్పారు. ఎలిస్టా కంపెనీ ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో రూ. 250 కోట్లతో మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌ను ప్రారంభించింది.''అలాగే భారతీయ బ్రాండ్లు ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో ఒకటి ఏంటంటే.. ఇక్కడ తయారైన వస్తువులు నాణ్యత పరంగా బాగున్నప్పటికీ, మన వినియోగదారులు విదేశీ బ్రాండ్లనే ఇష్టపడతారు" అని సాకేత్ గౌరవ్ అన్నారు. అయితే, రానున్న ఐదేళ్లలో సెమీకండక్టర్స్, ఎలక్ట్రానిక్స్ రంగంలో భారత్ స్వయంసమృద్ధి సాధిస్తుందని కూడా ఆయన అన్నారు.''ఐదు నుంచి ఆరేళ్లలో ముఖ్యమైన విడిభాగాలను ఇక్కడే తయారు చేయగలమని ఆశిస్తున్నా. ప్రస్తుతం, అందుకు అవసరమైన టెక్నాలజీ, ప్రాసెస్ చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేవు" అని సాకేత్ గౌరవ్ చెప్పారు.''భారత్‌లో తయారైన ఉత్పత్తులు విదేశీ బ్రాండ్ల కంటే తక్కువ ధరకే లభిస్తాయి. కానీ, వినియోగదారులు విదేశీ బ్రాండ్లనే ఇష్టపడుతున్నారు.''ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల నుంచి టర్బైన్ల వరకు, పర్మినెంట్ మాగ్నెట్స్, లైటింగ్, రాడార్ వ్యవస్థలు, ఎలక్ట్రానిక్ యుద్ధ పరికరాలు, అనేక ఇతర రోజువారీ నిత్యవసరాలతో సహా అనేక ఉత్పత్తుల తయారీకి అవసరమైన రేర్ ఎర్త్ మెటీరియల్స్ కోసం భారత్ దిగుమతులపైనే ఆధారపడుతోంది. భారత్ తనకు అవసరమైన రేర్ ఎర్త్ మెటీరియల్స్‌లో దాదాపు 99 శాతం దిగుమతి చేసుకుంటోంది. అందుకు చైనాపైనే ఎక్కువగా ఆధారపడి ఉంది. భారత్‌లో రేర్ ఎర్త్ మెటీరియల్స్‌ను రీసైక్లింగ్ చేసే అతిపెద్ద కంపెనీల్లో ఒకటైన అటెరో సీఈవో, కంపెనీ సహ వ్యవస్థాపకులు నితిన్ గుప్తా మాట్లాడుతూ, ''భారత్ ప్రస్తుతం 99 శాతం రేర్ ఎర్త్ మెటీరియల్స్‌ను దిగుమతి చేసుకుంటోంది. కానీ, ఈ పరిశ్రమ పురోగతికి అనువైన వ్యవస్థను అభివృద్ధి చేసినట్లయితే.. భారత్ 70 శాతం అవసరాలను రీసైక్లింగ్ ద్వారా తీర్చుకోవచ్చు" అని అన్నారు. అటెరో కంపెనీ ఇటీవల తన సామర్థ్యాన్ని 300 టన్నుల నుంచి 30 వేల టన్నులకు పెంచుకుంది.''చాలా ముఖ్యమైన ఉత్పత్తుల తయారీలో రేర్ ఎర్త్ మెటీరియల్స్ చాలా కీలకం. భారత్ ఈ విషయంలో స్వయంసమృద్ధి సాధించే దిశగా చర్యలు చేపట్టాల్సి ఉంది. భారత్‌లోనూ రేర్ ఎర్త్ మెటీరియల్స్ నిల్వలు ఉన్నాయి, కానీ ప్రస్తుతం వాటి మైనింగ్ జరగడం లేదు. ప్రపంచంలోని మొత్తం రేర్ ఎర్త్ మెటీరియల్స్‌లో 99 శాతం చైనా నుంచే వస్తున్నాయి, ఈ విషయంలో భారత్ ఇప్పటివరకూ పెద్దగా చేసిందేమీ లేదు" అని నితిన్ గుప్తా అన్నారు.''రీసైక్లింగ్ హబ్‌గా మారడం ద్వారా భారత్ తన అవసరాలను తీర్చుకునే దిశగా ముందుకెళ్లొచ్చు. మనం మార్కెట్‌లో పోటాపోటీ ధరకు రీసైకిల్ చేయగలం, కానీ అది భారీ స్థాయిలో జరగాల్సిన అవసరముంది.''అయితే, కేవలం రీసైక్లింగ్ ద్వారానే భారత్ అవసరాలు తీరతాయా? అనేదే ఇక్కడి ప్రశ్న. విషయంలో నితిన్ గుప్తా ఆశావహంగానే ఉన్నారు.

### చికాగో మృతవీరుల స్ఫూర్తితో

# మేడే దినోత్సవం జరుపుకుందాం

### కార్మిక హక్కులు నిర్వీర్యం చేసే నాలుగు లేబర్ కోడ్ లనువ్యతిరేకిద్దాం-పని గంటల పెంపుకు వ్యతిరేకంగా ఉద్యోగ భద్రత,సమాన పనికి సమాన వేతనంకై పోరాడుదాం: కార్మిక మిత్రులారా

(తెలంగాణ అవతరణ ప్రతినిధి గోదావరిఖని) మే 1న ప్రపంచవ్యాప్తంగా చికాగో కార్మికుల స్ఫూర్తితో అమరవీరులను స్మరిస్తూ, కార్మిక హక్కుల పోరాట దినోత్సవంగా మే డే ను జరుపుకుందాం. వాడవాడలో కార్మిక జెండాలు ఎగరేద్దాం. ఆనాడు కార్మికులు 16 గంటలు 18 గంటలు సూర్యోదయం,సూర్యాస్తమయం తె లియకుండ కార్ఖానాల్లో, ఫ్యాక్టరీల్లో పనిచేసేవారు. పని గంటల తగ్గింపు కోసం, కార్మికుల హక్కుల కోసం యజమానులపై కార్మిక లోకం తిరుగుబాటు చేసింది. లక్షలాది మంది కార్మికులు రోడ్లెక్కారు. ధర్నాలు రాస్తారోకులు చేసి హక్కుల కోసం కొట్లాడితే కార్మిక లోకం పై కాల్పులు జరిపింది . అమెరికా దేశంలోని చికాగో నగర వీధులు కార్మికుల రక్తంతో తడిసినవిఆనాటి చికాగో కార్మికుల రక్త తర్పనం తో 8 గంటల పని విధానం హక్కుగా సాధించుకోవడం జరిగింది మే డే జరుపుకోవడం అంటే స్వేచ్ఛ సమానత్వం కోరుకోవడం మే డే జరుపుకోవడం అంటే దోపిడి, పీడన అణిచివేతలను వ్యతిరేకించడంమే డే జరుపుకోవడం అంటే వెట్టి చాకిరిని వ్యతిరేకించడంమే డే జరుపుకోవడం అంటే బాలకార్మికులు లేని సమాజాన్ని కోరుకోవడం మే డే జరుపుకోవడం అంటే మహిళా హక్కుల కోసం నిలబడటం మే డే జరుపుకోవడం అంటే దేశ సంపద అందరికీ సమానంగా చెందాలని కోరుకోవడం మే డే జరుపుకోవడం అంటే కుల మతం ప్రాంతీయ ,దేశ సరిహద్దులు లేని నూతన సంస్కృతి, సమసమాజాన్ని కోరుకోవడం కార్మికులు అంటే ఎవరు కార్మికులు అంటే రోజు వారి,నెల వారి వేతనం తీసుకొని పని చేసే ప్రతి వ్యక్తి కార్మికుడే . రైతుకూలీ, అడ్డ మీద పని చేసే కూలి, షాప్ లో పని చేసే గుమస్తా,ప్రభుత్వ,ప్రవేట్ , కార్పొరేట్ రంగాల్లో,పని చేసే ఉద్యోగులు,ఉపాధ్యాయులు, డాక్టర్లు ,ఇంజనీర్లు,సాఫ్ట్ వేర్ ఉద్యోగులు , గిగ్ వర్కర్స్,ఆటో వాలా, హమాలీ ,డ్రైవర్, టీచర్ ,నర్స్,చేతివృత్తుల వాళ్ళు ఇలా తమ శ్రమ ద్వార వేతనం సంపాదించుకునే ప్రతి ఒక్కరు కార్మికులే. ఈ విషయం చాలా మంది కి తె లియక నేను కార్మికుడి ని కాదు అనుకుంటారు. దేశంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు నాలుగు లేబర్ కోళ్లను రద్దు చేయాలి కనీస వేతనం 26000 ఉండా లి కార్మికుల పెన్షన్ 10000 చె ల్లించా 8 గంటల పని నుండి 12 గంటల పని విధానాన్ని విరమించుకోవాలి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయా లి అసంఘటిత రంగ కార్మికులకు ఉద్యోగ భద్రత క ల్పించా లి జీతాల పెంపు కోసం పోరాడా భారతదేశంలో ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో పనిచేసే సంఘటిత రంగ కార్మికులు ఐదు కోట్ల మంది ఉన్నారు., 45 కోట్ల మంది ప్రైవేటు రంగ పరిశ్రమలలో అసంఘటిత కార్మికులుగా వివిధ రంగాల్లో పనిచేస్తున్నారు. సంఘటిత రంగ కార్మికులకు ఉన్నా కార్మిక చట్టాలు,హక్కులు అమలు కావడం లేదు. అసంఘటిత కార్మికుల పరిస్థితి రోజురోజుకు మరీత దయనీయంగా మారుతున్నది. దేశంలో వ్యవసాయ రంగం సంక్షోభానికి గురైన తర్వాత దేశవ్యాప్తంగా ప్రజలు బ్రతుకుతెరువు కోసం పల్లెల నుండి పట్టణాల బాట పట్టారు. నగరాల్లో భవన, నిర్మాణ ,ఇతర రంగాల్లో వలస కార్మికులగా బాండేడ్ లేబర్ పనిచేస్తున్నారు అసంఘటిత రంగ కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండానే కోట్లాదిమంది కార్మికులు పనిచేస్తున్నారు. ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయలేదు. మతోన్మాద ఫాసిస్ట్ బీజేపీ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అనుకూల విధానాలను తీసుకొచ్చిది. మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేయకపోగా,అమ్మడం కోసం ప్రత్యేకంగా ఒక శాఖనే ఏర్పాటు చేసింది. ప్రభుత్వ రంగ పరిశ్రమలను అమ్మకానికి పెట్టింది. సుమారు 5 లక్షల చిన్న మధ్య తరగతి పరిశ్రమలు మూతపడ్డాయి. ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడుకోవా ల్సిన బాధ్యత కార్మిక వర్గం పై ఉన్నది. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను తొలగించి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ను తీసుకువచ్చింది. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టాలను తుంగలో తొక్కింది. పార్లమెంటులో చర్చ లేకుండానే ఆమోదం చేసుకుంది. కార్మిక చట్టాలను తొలగించి కార్మికులకు ద్రోహం చేసింది..కార్మిక చట్టాలను కార్మిక హక్కులను కాల రాసింది. కార్మికుల రక్త తర్పణతో హక్కుగా సాధించి పెట్టిన 8 గంటల పని విధానాన్ని కార్పొరేట్ సంస్థలు అమలు చేయడం లేదు. పెట్టుబడిదారులు కంపెనీల్లో 10 గంటలు 12 గంటలు పని చేయిస్తూ శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు. మహిళా కార్మికులకు మౌ లిక వసతులు క ల్పించడం లేదు. పని భద్రత లేదు. మహిళలకు రక్షణలేదు .సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు కావడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టు తీర్పును కూడ అమలు చేసే స్థితిలో లేవు. 1992 లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు



ఆనాటి ప్రధాని పీవీ నరసింహారావు నూతన ఆర్థిక విధానాలను అమల్లోకి తీసుకురావడం జరిగింది. నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా కొత్తగా రెగ్యులర్ ఉద్యోగాలకు అవకాశం క ల్పించకుండ ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగాల నియామకాలను తీసుకువచ్చింది. ప్రభుత్వాలు అత్యవసర సేవలు అవుట్సోర్సింగ్ సిబ్బంది నియమించి వారిని మధ్యలోనే తొలగిస్తున్నారు. ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేదు. పిఎఫ్, ఈఎస్ఐ,కనీస పెన్షన్, చట్టబద్ధ హక్కులు అమలు చేయాల్సి ఉంది.. ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు రెగ్యులరజే చేయా . కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతన చట్టాన్ని తీసుకువచ్చాయి వాటిని అమలు చేసే పరిస్థితి లేదు. 26 వేల రూపాయలు కనీస వేతనంగా గుర్తించా కనీస వేతన చట్టం అమలు చేయాలి .. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతూ కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కాపాడుకుందాము. కార్మికులకు న్యాయమైన వేతనం, సురక్షిత పని వాతావరణం, మరియు గౌరవం కోసం పోరాడుదాం. చికాగో అమరవీరుల స్ఫూర్తితో . కార్మికులు సమరశీల పోరాటాలకు సిద్ధం అవుదాం. కార్మికుల హక్కుల కోసం ఐక్య పోరాటాలకు సిద్ధంగా ఉందాం. మే డే దినోత్సవాన్ని వాడవాడల జరుపుకుందాం.

### సింగరేణి యువ కార్మికులను

## ఘనంగా సత్కరించిన మాలసంఘం

(తెలంగాణ అవతరణ, మార్కండేయ కాలనీ) ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా స్థానిక చౌరస్తాలోని మాలసంఘం కార్యాలయంలో సింగరేణి యువ కార్మికులు, నంది నరేష్, ఎరుకల అమ్రేష్, గంపల చంద్ర శేఖర్లను నియోజకవర్గ అధ్యక్షులు మాలెం మధు, కడమండ శ్రీహరి చేతుల మీదుగా ఘనంగా సన్మానించి, మేడే శుభాకాంక్షలు తెలియజేశారు.
అనంతరం ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు మాలెం మధు, జనరల్ సెక్రెటరీ మగ్రి ఐలయ్య మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు 8 గంటల పనిసమయాన్ని అమలు చేయడంలో కీలకపాత్ర వహించారని, సమాన పనికి సమాన వేతనం అనే నినాదాన్ని ప్రతిపాదించారని గుర్తు చేశారు. అంతేకాకుండా, కనీస పనికి కనీస వేతనం, ఉద్యోగ భద్రత, మహిళా కార్మికుల రక్షణ, కార్మికుల సురక్షిత వాతావరణం వంటి అనేక కార్మిక చట్టాలు తీసుకురావడంలో డాక్టర్ అంబేద్కర్ ముఖ్యభూమిక పోషించారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు మాలెం మధు, జనరల్ సెక్రెటరీ మగ్రి ఐలయ్య, కార్పొరేటర్ పాతపల్లి రవి, అధికార ప్రతినిధి కడమండ శ్రీహరి, అబ్దుల్ కరీం, శనిగారపు చంద్రశేఖర్, నూకల మొండి, అందుకుల లింగన్న, గుమ్మడి పెద్దులు, కంటే పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక బాధ్యత ఇద్దరిదీ...

కుటుంబం ఆర్థికంగా బాగుండాలంటే దంపతులిద్దరూ ఒక్క మాటపై ఉండా డబ్బు విషయంలో ఇద్దరి మనసులో పొదుపు చేయాలని ఉంటే, కచ్చితంగా ఆ కుటుంబానికి ఆర్థిక సమస్యలు రావు. అయితే ప్రణాళికలు ఎలా వేసుకోవాలో చాలామందికి తెలియదు. ముఖ్యంగా కొత్తగా పెండ్లయిన దంపతులకు ఈ విషయంలో అవగాహన అంతంత మాత్రమే! అలాంటి వాళ్లు కొన్ని ఆర్థికప రమైన విషయాలు తెలుసుకుంటే మంచిది. కొత్త దంపతులు పెండ్లికి ముందు తమ ఆర్థిక పరిస్థితులు ఎలా ఉండేవో చర్చించుకోవా అలాగే తమ అప్పులు, ఆస్తులు, పొదుపు చేసిన డబ్బు, అలవాట్లు, ఖర్చుల గురించి ఒకరికొకరు మాట్లాడుకోవా ఇద్దరూ కలిసి డబ్బుపై ఒక అభిప్రాయానికి రావా దాని విలువ గురించి చర్చించుకోవా తర్వాత భవిష్యత్తు కోసం కొన్నిలక్ష్యాలను పెట్టుకోవా అందులో షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ గోల్స్ ఉండేలా చూసుకోవా చిన్నచిన్న ఔటింగ్స్, కొత్త ఫోన్లు, కంప్యూటర్ల కొనుగోలు, ఎమర్జెన్సీ ఫండ్స్ వాటిని షార్ట్ టర్మ్ గోల్స్‌గా ఫిక్స్ చేసుకోవా సొంతిల్లు, రిటైర్మెంట్ ప్లాన్స్ లాంటివి లాంగ్ టర్మ్ గోల్స్‌గా నిర్దేశించు కోవా అనుకున్న లక్ష్యాలను అందుకునే దిశగా ప్రణాళికలు అమలుచేయా భార్యాభర్తల మధ్య రహస్యాలు ఉండకపోవడం మంచిది. ముఖ్యంగా ఆర్థికపరమైన అంశాల్లో దాచివేతలు, దాటవేతలు భవిష్యత్తులో సమస్యాత్మకంగా పరిణమించే ప్రమాదం ఉంది. అందువల్ల ఆదా యం, పెట్టుబడి, అప్పుల విషయంలో ఇద్దరి మధ్య పారదర్శకత ఉండా అప్పుడే వాళ్లలో నమ్మకం అనే బలమైన పునాది ఏర్పడుతుంది. ఆటుపోట్లు అందరికీ సహజం.

# పైసలు ల్లేకుండానే పదవులు

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెం టనే 37 మందిని చైర్మన్లుగా నామినేటెడ్ పదవుల్లో భర్తీచేసింది. ఆ తర్వాత మరో ఐదారుగు రిని ప్రభుత్వం నియమించింది. ఇంకా భర్తీచేయని నామినేటెడ్ పోస్టులు 30కి పైగానే ఉన్నాయి. అయితే మొదటి విడతలో భర్తీచేసిన వాటిలో కీలకమైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా ర్టీ, మహిళా, దివ్యాంగులతో పాటు వివిధ కులాల కార్పొరేషన్లు కూడా ఉన్నాయి. మొదటగా భర్తీచేసిన చైర్మన్ల పదవీ కాలం జూలై రెండోవారంలో ముగుస్తుంది. అయితే వీరి పదవీ కాలంలో ఏ ఒక్కరికి కూడా కార్పోరేషన్ల ద్వారా నిధులు ఇవ్వలేదు. దాంతో కార్పోరేషన్ల ద్వారా సాయం చేయలేని పరిస్థితి నెలకొన్నది. ఆయా కార్పోరేషన్ల చైర్మన్లకు రుణాలు ఇప్పించాలని నిత్యం ఒత్తిడి ఉన్నా.. చైర్మన్లు చేసేదేమీలేక మిన్నకుండిపోతున్నారు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు, సమావేశాలకు వెళ్లడం తప్ప.. ప్రభుత్వపరంగా నిరుద్యోగ యువతకు, నమ్ముకున్న కేడర్‌కు న్యాయంచేయలేని పరిస్థితి వారిది. పదవీకాలం ముగియనుండటం తో తమకు మరోసారి అవకాశం కల్పించాలని ప్రభుత్వ పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నట్లుగా తెలుస్తున్నది. రాష్ట్రంలోని వివిధ కార్పోరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించలేని దుస్థితి నెలకొన్నది. నిధుల లేమితో గతేడాది అట్టహాసంగా ప్రారంభించిన యువ వికాసం పథకం అటకెక్కింది. ఈ పథకం కోసం లక్షలాది మంది దరఖాస్తులు చేసుకున్నారు. అయితే సర్కార్ నిధులు విడుదల చేయకపోడంతో నిరుద్యోగ యువత ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పిషర్మెన్, వికలాంగులతో పాటు వివిధ కులాల ఫెడరేషన్లు, కార్పోరేషన్లలో.. యువతకు ఉమ్మడి రాష్ట్రం లో ప్రతి ఏటా సబ్సిడీ ద్వారా ప్రభుత్వం రుణాలు ఇవ్వడం జరుగుతుండేది. కానీ, రాష్ట్ర విభజన తర్వాత పరిస్థితి మారి పోయింది. బీఆర్ఎస్ హయాంలో రెండు, మూడేళ్లు నిరుద్యోగ యువతకు రుణాలు ఇచ్చినా.. వాటికి సబ్సిడీని విడుదల చేయలేదు. కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తికావస్తున్నా ఇప్పటివరకు ఒక్కరికి కూడా ఆయా కార్పోరేషన్ల ద్వారా రుణాలు ఇవ్వలేదు. ఎన్నికల ముందు ఇప్పుడున్న కార్పోరేషన్లకు అదనంగా కులాలవారీగా కార్పోరేషన్లు ఏర్పాటుచేసి.. ఆయావర్గాల యువతను రుణాలు ఇచ్చి ఆర్థికంగా బలోపేతం చేస్తామన్న హామీ నీటి మూటగానే మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ సర్కార్ కార్పోరేషన్ల ద్వారా కొత్త రుణాలు ఇవ్వకపోగా.. గత ప్రభుత్వం హయాంలో ఇ చ్చిన రుణాలకు కనీసం సబ్సిడీ నిధులను కూడా విడుదల చే యడం లేదు. దీంతో గతంలో రుణాలు తీసు కున్న వ్య క్తులు.. తిరిగి బ్యాంకులకు అప్పులు చెల్లించలేని పరిస్థితి నెలకొన్నది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పోరేషన్ల ద్వారా గత ప్ర భుత్వంలో లక్షలాది మంది యువత ఎ క్కువగా వాహనాలు తీసుకొని జీవనం సాగిస్తున్నారు.



# తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మేడే జెండాలు ఆవిష్కరణ

## మిట్టపల్లి కుమారస్వామి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం.





(తెలంగాణ అవతరణ ప్రతినిధి గోదావరిఖని) చికాగో అమరులను స్మరిస్తూ మేడే గోదావరిఖని ఓల్డ్ అశోక్ టాకీస్ లేబర్ అడ్డా చౌరస్తా జీడీకే ఓసిపి పై లో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మేడే జెండాలు ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ ఆవిష్కరణ లో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి. కుమారస్వామి గోదావరిఖని చౌరస్తాలో జెండావిష్కరించడం జరిగింది.మీర్జా ఫయాజ్ బేగ్ ఓసి ఫైలు జెండావిష్కరించడం జరిగింది ఉపాధ్యక్షులు సమ్మ రాజన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు అసంఘటిత కార్మిక సంఘం నాయకులు బి. ఉదయ్ తెలంగాణ జన సమితి నాయకులు ఇనుముల రాజమౌళి ఆల్ ఇండియా ఫెడరేషన్ ట్రేడ్ యూనియన్ ఏ ఐ ఎఫ్ టి యు నాయకులు మాతంగి రాయమల్లు సిఐటియు నాయకులు ఆరేపల్లి రాజ్యమౌళి. గార్లు పాల్గొన్నారు అనంతరం కార్మిక సంఘాల నాయకులు. మిట్టపల్లి కుమారస్వామి మాట్లాడుతు 140 సంవత్సరాల చరిత్ర. చికాగో అమరవీరుల ఆశయ సాధనలో తెలంగాణ సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం ఈ రోజు కార్మికుల మే డే దినంగా జరుపుకుంటునాశీ.140 సంవత్సరాల నుంచి చికాకు అమరవీరులను స్మరిస్తూ. వారి త్యాగాలను కార్మిక వర్గానికి ఎత్తిపడుతూ పోరాటంలో భాగం కావాలని పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళు తప్ప. ప్రపంచ కార్మికులారా ఏకం కండి .అనే నినాదంతో పోరాట పట్టిమ కలిగిన కార్మిక వర్గాన్ని . చైతన్యం చేస్తూ.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన04 లేబర్ కోడ్లను తెలంగాణ రాష్ట్ర సంగటిత అసంఘటిత కార్మిక వర్గం తెలంగాణ రాష్ట్రంలో అమలు కాలనీయకుండా పోరాడాలని ఆ లేబర్ కోడ్లతో కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేయుటకు ఎనిమిది గంటల పని దినాలు నుండి 10 గంటలు 12 గంటలుగా మార్చుటకు కేంద్ర ప్రభుత్వం కుటిల ప్రయత్నం చేస్తూ ఉంది చికాగో అమరవీరులు సాధించిన ఎనిమిది గంటల పని దినాన్ని మార్చుటకు కుటిల ప్రయత్నం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గేవరకు మే డే స్ఫూర్తితో పోరాడాలని కార్మిక వర్గానికి తెలియజేయడం జరిగింది. ప్రభుత్వ పరిశ్రమలను ప్రైవేటీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం. అంబానీ. జిందాల్. ఆదాని.కంపెనీలకు అప్పనంగా అప్పగించుటకు ఓపెన్ టెండర్ల పేరుతో సింగరేణినీ సర్వనాశనం చేయుటకు కేంద్ర ప్రభుత్వం స్వాగతం పలుకుతుంది. సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం ఒక తాటిపై నిలబడి లేబర్ కోడ్లను తెలంగాణ ప్రభుత్వం అమలు చేయకుండా నిలువరించుటకు రాష్ట్రంలో ఉన్న కార్మిక వర్గం కార్మిక సంఘాలు ఒక తాటిపై నిలబడి తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వివరించడం జరిగింది. ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు మాతంగి రాయమల్లు మాట్లాడుతూ ఐక్య ఉద్యమాల ద్వారానే కార్మిక హక్కులు సాధ్యపడతాయి సింగరేణి పరిశ్రమను రక్షించుకోగలుగుతాం సింగరేణిలో ఐక్య పోరాటాలు అనివార్యం కాబట్టి కార్మిక సంఘాల ఐక్యవేదికలో భాగస్వాములు. కావలసిన అవసరం ఉందని ఓపెన్ టెండర్లను వ్యతిరేకిస్తూ నూతన బొగ్గు గనులు వెలికి తీసి తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించి ఉత్తర తెలంగాణ ప్రాంతాన్ని బొందల గడ్డలుగా మార్చే ఓపెన్ కాస్టను రద్దు చేయాలని సింగరేణి కార్మికుల పై పని భారాన్ని తగ్గించి పనికి తగ్గ కార్మికులను నియమించాల్సిన అవసరం ఉందని మే డే స్ఫూర్తి తో కార్మిక వర్గం పోరాటంలో కలిసి రావాలని కార్మిక వర్గానికి ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది. సిఐటియు ఆరెపల్లి రాజమౌళి మాట్లాడుతూ సింగరేణి కార్మికులను రోజురోజుకు కుదించి కార్మికుల శ్రమను దోచుకుంటూ సింగరేణి పరిశ్రమను కాయల పడేస్తూ విద్యుత్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకుండా సింగరేణి పరిశ్రమను అప్పుల పాలు చేస్తూ సింగరేణి సర్వనాశనం చేయుటకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఒక కుటిల ప్రయత్నం చేస్తా ఉన్నాయి 140 సంవత్సరాల క్రితం కార్మికులు కట్టు బానిసలుగా జీవిస్తా ఉంటే చికాక నగరంలో కార్మికులు శాంతియుతంగా ఎనిమిది గంటల పని దినం కోసం హే మార్కెట్లో ప్రదర్శన చేస్తా ఉంటే అక్కడ జరిగిన అల్లర్లకు ప్రదర్శన చేసే కార్మికులకు సంబంధం లేకుంటే పెట్టుబడిదారుల గుండాలు బాంబులతో దాడి చేస్తే ఆ బాంబు దాడిలో రక్తం ఏరులై పారుతుంటే తెల్ల గుడ్డలను ముంచి ఎర్రజెండాను ఎత్తి పట్టిన రోజు మేడే ఆ మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం కార్మికుల పరిశ్రమ రక్షించుకొనుటకు కార్మిక వర్గం ఒక తాటిపై నిలబడి కొట్లాడాల్సిన అవసరం ఉందని దానికి సింగరేణి అన్ని కార్మిక సంఘాల ఐక్యవేదిక ఐక్య సంఘటనలో భాగమవుతామని తెలియజేయడం జరిగింది ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సమ్మ రాజయ్ మాట్లాడుతూ భారతదేశంలో ఎనిమిది గంటల పని దినం కోసం విరోచిత పోరాటంలో కార్మిక వర్గం మడమతిప్పని పోరాటం చేసి ఎనిమిది గంటల పని దినం సాధించుకున్న రోజు మేడే ఆ మేడే స్ఫూర్తితో సింగరేణి పరిశ్రమను రక్షించుకుంటూ కార్మిక హక్కులు కాపాడుకుంటూ నూతన భూగర్భ గనులు వెలికి తీసే దిశగా కార్మిక వర్గం చైతన్యవంతమైన కార్మిక వర్గంలో విరోచిత పోరాటంలో భాగస్వాములు కావలసిన అవసరం ఉందని. కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన అవసరం సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని రాష్ట్ర ప్రభుత్వాన్ని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేయడం జరిగింది. సింగరేణిలో ఉత్పత్తి పేరుతో మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి తీస్తూ కార్మికులను కుదిస్తూ విదేశీ యంత్రీకరణను ప్రవేశపెడుతూ కార్మికులపై అధిక పని భారాన్ని మోపుతూ సింగరేణి యాజమాన్యం కార్మికులపై కర్ర పెత్తనం చెలాయిస్తుంది ఈ విధానాన్ని సింగరేణి యాజమాన్యం విరమించుకొని నూతన బొగ్గు గనులు వెలికి తీసి సింగరేణి కార్మికుల పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే 140 సంవత్సరాలు చరిత్రను ఆ చరిత్రలో ఉన్న కార్మిక వర్గాన్ని నెమరు వేసుకొని పోరాటాలకు భాగస్వాములై కార్మిక సంఘాల ఐక్యత చాటాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కార్మిక సంఘాల కు పిలుపునివ్వడం జరిగింది. ఇనుముల రాజమౌళి బృందం పల్లె లింగన్న బృందం చికాగో అమర వీరులను స్మరిస్తూ గేయాలను ఆలపించినారు. ఈ కార్యక్రమంలో సంఘటిత అసంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మే డే సభలను విజయవంతం చేయడమైనది..

# ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్

(తెలంగాణ అవతరణ ప్రతినిధి జనగాం జిల్లా)జనగాం జిల్లా ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) ప్రధాన కార్యదర్శి ఏ.గణేష్ అధ్యక్షతన జరిగింది.జనగాం జిల్లా మాత శిశువు సంరక్షణ కేంద్రం హాస్పిటల్ ముందు 141 మే డే దినోత్సవ సందర్భంగా ఏఐటియుసి జెండా ఆవిష్కరణ చేసిన జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు సి.హెచ్ రాజి రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ... 8 గంటల పనిదినాల కోసం జరిగిన పోరాటంలో వేలాది మంది అమరులై నేటికీ 141 వ సంవత్సరాలు అవుతుంది అన్నారు, మళ్లీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 12 గంటలు పని చేసే విధంగా చట్టాలను మారుస్తూ కార్మికులను మరో పోరాటానికి పురి కొల్పుతుంది అన్నారు, సామాన్య కార్మికులకు అవసరమైన 44 కార్మిక చట్టాలు పోరాటాల ద్వారా సాధించుకున్నవే అన్నారు, అలాంటి చట్టాలను అంబానీ, ఆదానీలకు ఉపయోగపడే విధంగా, 4 కోడ్స్ గా కుదించి కార్మికులను వెట్టి చాకిరి వైపు మళ్ళించ్చే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నవి అన్నారు, కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కనీస వేతనాలు ఊసు లేకుండా సుప్రీంకోర్టు గైలెన్స్ ని కూడా పట్టించుకోకుండా కొత్త ఉద్యోగాల ఊసే లేకుండా, స్విస్ బ్యాంకులో మూలుగుతున్న నల్లధనాన్ని బయటకు తీసుకొచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు రూపాయలు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తామని 12 సంవత్సరాలు దాటిన వేయకపోవడానికి కారణమేమిటి అన్నారు అధికారం కోసం అనేక అడ్డదారులు తొక్కి భారతదేశంలోని కార్మికులందరినీ కార్పొరేట్ యాజమాన్యాలకు కారు చౌకగా అప్పజెప్పడానికి కార్మిక చట్టాలను కుదించడం జరిగింది అన్నారు. కనుక కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై సబండ వర్గాల కార్మికులు ఐకమత్యంతో సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని అందుకు ఏఐటియుసి అందరికీ అండగా ఉంటుంది అన్నారు. సందర్భంగా రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ... ఉద్యోగులకు పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ ,హెల్త్ కార్డ్స్, హెల్త్ ఇన్సూరెన్స్ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉద్యోగులు రామ రాజేష్ ఖన్నా ను శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.జనగాం జిల్లా ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ప్రధాన కార్యదర్శి ఏ.గణేష్ మాట్లాడుతూ 4వ తరగతి ఉద్యోగులకు కనీస వేతనం 26000 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా మాత శిశువు సంరక్షణ కేంద్రం ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు సపోర్టింగ్ స్టాప్ భవాని , మహేశ్వరి, రాధా, అనురాధ, సరిత, సునీత,వాణి సెక్యూరిటీ గార్డ్స్ ఏ. రవి, పాకల మల్లేశం , సిద్ధులు , ఉప్పలయ్య, టీ.రవి శానిటేషన్ వర్కర్లు సిద్దులు, రాజు, సంపత్, అంజి, ఆగయ్య పేషంట్ కేర్ ఉద్యోగులు బాలరాజు ,అనిత మరియు తదితరులు పాల్గొన్నారు.

# 44కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలి



(తెలంగాణ అవతరణ ప్రతినిధి మంచిర్యాల జిల్లా) 141 మే డే దినోత్సవ సందర్భంగా ఏఐటియుసి జెండా ఆవిష్కరణ చేసిన గ్రామపంచాయతీ కార్మికులు కారోబార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 8 గంటల పనిదినాల కోసం జరిగిన పోరాటంలో వేలాది మంది అమరులై నేటికీ 141 వ సంవత్సరాలు అవుతుంది అన్నారు, మళ్లీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 12 గంటలు పని చేసే విధంగా చట్టాలను మారుస్తూ కార్మికులను మరో పోరాటానికి పురి కొల్పుతుంది అన్నారు, సామాన్య కార్మికులకు అవసరమైన 44 కార్మిక చట్టాలు పోరాటాల ద్వారా సాధించుకున్నవే అన్నారు, అలాంటి చట్టాలను అంబానీ, ఆదానీలకు ఉపయోగపడే విధంగా, 4 కోడ్స్ గా కుదించి కార్మికులను వెట్టి చాకిరి వైపు మళ్ళించ్చే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నవి అన్నారు, కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కనీస వేతనాలు ఊసు లేకుండా సుప్రీంకోర్టు గైలెన్స్ ని కూడా పట్టించుకోకుండా కొత్త ఉద్యోగాల ఊసే లేకుండా, స్విస్ బ్యాంకులో మూలుగుతున్న నల్లధనాన్ని బయటకు తీసుకొచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు రూపాయలు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తామని 12 సంవత్సరాలు దాటిన వేయకపోవడానికి కారణమేమిటి అన్నారు అధికారం కోసం అనేక అడ్డదారులు తొక్కి భారతదేశంలోని కార్మికులందరినీ కార్పొరేట్ యాజమాన్యాలకు కారు చౌకగా అప్పజెప్పడానికి కార్మిక చట్టాలను కుదించడం జరిగింది అన్నారు. కనుక కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై సబండ వర్గాల కార్మికులు ఐకమత్యంతో సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని అందుకు ఏఐటియుసి అందరికీ అండగా ఉంటుంది అన్నారు. ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దేవనబోయిన బాపు యాదవ్ మాట్లాడుతూ 4వ తరగతి ఉద్యోగులకు కనీస వేతనం 26000 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు ఎక్కితేజాడి మహేష్ ,పోతగంటి సత్తన్న, తిరుపతి మరియు గ్రామ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పెరగనున్న.. భూముల ధరలు




హైదరాబాద్, : తెలంగాణలో భూముల మార్కెట్ విలువలను సవరించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయింది. వ్యవసాయ భూముల విలువ గరిష్టంగా 300 శాతం పెరగనుండగా.. ఓఆర్ఆర్ పరిసరా ల్లోని ప్లాట్ల రేట్లు మూడింతలు కానున్నట్లు తెలిసింది. అపార్ట్‌మెంట్ ఫ్లాట్ల ధరలను స్వల్పంగా పెంచి.. కమర్షియల్ స్పేస్ రేట్లను మాత్రం తగ్గించాలని ప్రతిపాదించారు. రిసోర్స్ మొబిలైజేషన్ కేబినెట్ సబ్ కమిటీ ఆమోదం అనంతరం ఈ కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరగడమే కాకుండా రియల్ రంగంలో పారదర్శకత రానుంది.తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగా నికి ఊపునిచ్చేలా రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకునేందుకు రెడీ అయింది. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ భూములు, నివాస స్థలాల మార్కెట్ విలువను భారీగా పెంచేందుకు రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది. వచ్చే నెలలో లేదా జూన్ నుంచి ఈ పెరిగిన ధరలు అమల్లోకి వచ్చేఅవకాశం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూముల విలువను సవరించడం ఇదే తొలిసారి కావడంతో రియల్ఎస్టేట్ రంగంలో ఈ అంశం హాట్ టాపిక్‌గా మారింది. ప్రభుత్వ ప్రతిపాదనల ప్రకారం.. వ్యవసాయ భూముల మార్కెట్ విలువ గరిష్టంగా రెండు నుంచి మూడు రెట్లు పెరగనుంది. పారదర్శకత రానుంది.తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగా నికి ఊపునిచ్చేలా రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకునేందుకు రెడీ అయింది. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ భూములు, నివాస స్థలాల మార్కెట్ విలువను భారీగా పెంచేందుకు రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది. వచ్చే నెలలో లేదా జూన్ నుంచి ఈ పెరిగిన ధరలు అమల్లోకి వచ్చేఅవకాశం ఉంది. ప్రస్తుతం ఎకరాకు రూ. 6 లక్షలుగా ఉన్న విలువ రూ. 12 లక్షల నుంచి రూ. 18 లక్షల వరకు పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా నగర శివార్లలోని కోర్అర్బన్ ప్రాంతాల్లో మార్కెట్‌విలువ బహిరంగ మార్కెట్ రేట్ల కంటే చాలా తక్కువగా ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఎకరా విలువ ప్రభుత్వలెక్కల్లో రూ. 20లక్షలు ఉంటే.. బయట రూ. 10 కోట్ల నుంచి రూ. 20 కోట్లు పలుకుతోంది. ఇలాంటి చోట్ల మార్కెట్ విలువను ఏకంగా 300 శాతానికి పైగా పెంచి అసమానతలను తగ్గించాలని సర్కార్ భావిస్తోంది.ఔటర్ రింగ్ రోడ్ పరిసర ప్రాంతా లపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది. రీజినల్ రింగ్ రోడ్, ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టుల వల్ల ఈ ప్రాంతాల్లో భూములకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. పారదర్శకత రానుంది.తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగా నికి ఊపునిచ్చేలా రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకునేందుకు రెడీ అయింది. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ భూములు, నివాస స్థలాల మార్కెట్ విలువను భారీగా పెంచేందుకు రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది. వచ్చే నెలలో లేదా జూన్ నుంచి ఈ పెరిగిన ధరలు అమల్లోకి వచ్చేఅవకాశం ఉంది.దీనికి అనుగుణంగానే ఇక్కడి ఓపెన్ ప్లాట్లు, నివాస స్థలాల ధరలను 2 నుంచి 3 రెట్లు పెంచనున్నారు. అలాగే అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్ల విలువను కూడా స్వల్పంగా పెంచనున్నారు. ప్రస్తుతం ఎస్ఎఫ్‌టీకి రూ.2,200 ఉన్న ధరను రూ. 2,800 కు పెంచే అవకాశం ఉంది. ఈ నిర్ణయంతో రిజిస్ట్రేషన్ ఖర్చులు పెరిగిన ప్పటికీ.. బ్లాక్ మనీ లావాదేవీలు తగ్గి పారదర్శకత పెరుగుతుందని భావిస్తున్నారు.నివాస స్థలాల రేట్లు పెరుగుతున్నా, వాణిజ్య స్థలాల విషయంలో ప్రభుత్వం ఊరటనిచ్చే నిర్ణయం తీసుకుంది.ప్రస్తుతం మార్కెట్ రేట్ల కంటే ఎక్కువగా ఉన్న కొన్ని ప్రాంతాల్లో కమర్షియల్ స్పేస్ విలువను తగ్గించాలని ప్రతిపాదిం చారు. ఎస్ఎఫ్‌టీకి రూ.7 వేలుఉన్న విలువను రూ. 6,500 కి తగ్గించే అవకాశం ఉంది. దీనివల్ల కొత్త కంపెనీలు, పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చేందుకు ఆసక్తి చూపుతాయని తద్వారా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. కేబినెట్ సబ్ కమిటీ అధ్యయనం తర్వాత దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుంది.


# ఆర్థిక ఆయుధంగా ఇరాన్



న్యూఢిల్లీ, : ఇరాన్?అమెరికా మధ్య ఉద్రిక్తతలు హోర్ముజ్ జలసంధిని కేంద్రంగా మరింత తీవ్రస్థితి చేరాయి. చర్చలు విఫలమై, ఇరాన్ జలసంధిపై కఠిన నియంత్రణలు ప్రకటించింది. ప్రపంచ చమురు సరఫరా దీనిపై ఆధారపడుతున్న నేపథ్యంలో ఆర్థిక ఆందోళనలు పెరుగుతున్నాయి. ఇస్లామాబాద్‌లో 21 గంటల సుదీర్ఘ చర్చలు ఫలితం లేకుండా ముగిశాయి. అమెరికా అణు కార్యక్రమంపై 20 సంవత్సరాల ఫ్రీజ్, జలసంధి దిగ్బంధనాలు డిమాండ్ చేసింది. ఇరాన్ ఇజ్రాయెల్, అమెరికా 'అర్ధరహిత' షరతులను తిరస్కరించి, యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని సవాల్ చేసింది. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 'ఇరాన్‌కు బ్యాడ్ న్యూస్' అని హెచ్చరించారు. ఈ క్రమంలో ఇరాన్ శత్రుదేశా లకు షాక్ ఇచ్చేలా కొత్త చట్టం రూపొందిస్తోంది.ఇరాన్ సంయుక్త సైనిక ఆదేశాలు జలసంధిని తమ పూర్తి నియంత్రణలో ఉంచుతూ, అమెరికా దిగ్బంధనాలు ఉన్నంతకాలం రవాణాను అడ్డుకుంటామని ప్రకటించాయి. గత 50 రోజుల్లో ఆంక్షలు విధించి, ఇటీవల తెరిచినా మళ్లీ మూసివేశారు. ప్రపంచ చమురు, గ్యాస్ రవాణాకు ఇది కీల యం. తాజా నిర్ణయంతో చమురు రవాణాకు బ్రేక్ పడింది. పార్లమెంటరీ సివిల్ ఇంజనీరింగ్ కమిటీ చైర్మన్ మహమ్మద్ రెజాయ్ కూచీ ప్రకటించిన ముసాయిదా తుది దశలో ఉంది. ఇజ్రాయెల్ సంబంధ నౌకలపై పూర్తి నిషేధం ఉంటుంది. హర్మూజ్ దాటాలంటే జాతీయ భద్రతా మండలి అనుమతి తీసుకోవా యుద్ధం కారణంగా జరిగిన నష్టానికి పరిహారం చెల్లించకపోతే ప్రయాణానికి అనుమతి ఇవ్వరు.ఆర్థిక ఆందోళనలు పెరుగుతున్నాయి. ఇస్లామాబాద్‌లో 21 గంటల సుదీర్ఘ చర్చలు ఫలితం లేకుండా ముగిశాయి. అమెరికా అణు కార్యక్రమంపై 20 సంవత్సరాల ఫ్రీజ్, జలసంధి దిగ్బంధనాలు డిమాండ్ చేసింది. ఇరాన్ ఇజ్రాయెల్, అమెరికా 'అర్ధరహిత' షరతులను తిరస్కరించి, యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని సవాల్ చేసింది. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 'ఇరాన్‌కు బ్యాడ్ న్యూస్' అని హెచ్చరించారు. రవాణా రుసుము ఇరాన్ కరెన్సీలో మాత్రమే చెల్లించా భద్రత 'ఉచితం కాదు' అని ఉపాధ్యక్షుడు మహ్మద్ రెజా ఆరిఫ్ హెచ్చరించారు. ఇరాన్ నిర్ణయంతో చమురు ధరలు 100-120 డాలర్ల వరకు రికార్డు స్థాయిలు చేరాయి. హర్మూజ్ మూసివేతతో 20 శాతానికిపైగా పెరిగే అవకాశం ఉంది. గల్ఫ్ దేశాల నుంచి 40 శాతంపైగా చమురు దిగుమతి చేసుకునే భారత్ ఇప్పుడు ఆఫ్రికా, రష్యా నుంచి ఎక్కువగా దిగుమతి చేసుకుంటోంది. మరోవైపు పెట్రోల్?డీజిల్ ధరలు 15?90 శాతం పెరిగాయి. చైనా, యూరప్‌లో కూడా ఇంధన కొరత పెరుగుతోంది. మధ్యప్రాచ్య చమురుపై ఆధారపడి ఉన్న భారత్‌లో పెట్రో ఉత్పత్తుల ధరలు ఆకాశతాకు తాయి.ఇరాన్ ప్రతీకార వ్యూహం ఆర్థిక ఆయుధంగా మారింది. చర్చలు ఆలస్యమైతే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ముప్పు. భారత్ వంటి దేశాలు వైవిధ్యమైన మూలాలపై దృష్టి పెట్టా

### రామ్ చరణ్ సర్, నాకు మరో అవకాశం ఇవ్వండి..

# బుచ్చిబాబు స్పెషల్ రిక్వెస్ట్




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం తన కొత్త సినిమా 'పెద్ది' షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమాను బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. మొదట ఈ సినిమాను ఏప్రిల్ 30న విడుదల చేయాలని ప్లాన్ చేసినప్పటికీ, కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. కొత్త రిలీజ్ డేట్‌పై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. అయితే సినిమా ఔట్‌పుట్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా మేకర్స్ జాగ్రత్తలు తీసుకుంటున్నారని సమాచారం.

ఇటీవల రామ్ చరణ్ ఒక ప్రముఖ మ్యాగజైన్ కోసం చేసిన స్టైలిష్ ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ ఫోటోలపై స్పందిస్తూ డైరెక్టర్ బుచ్చిబాబు సానా "సార్... వన్ మోర్ ఛాన్స్ ప్లీజ్" అంటూ కామెంట్ చేయడం అభిమానులను ఆకట్టుకుంది. వీరిద్దరి మధ్య ఉన్న స్నేహం, అనుబంధం చూసి ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 'పెద్ది' తర్వాత కూడా ఈ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుందా అనే ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది. అయితే దీనిపై అధికారిక సమాచారం మాత్రం ఇంకా బయటకు రాలేదు. ఇక ఈ సినిమాలో హీరోయిన్‌గా జాన్వీ కపూర్ నటిస్తోంది. ఈ చిత్రానికి సంగీతాన్ని ఆస్కార్ అవార్డు గ్రహీత ఏ ఆర్ రెహమాన్ అందిస్తున్నారు. ఆయన సంగీతం ఈ సినిమాకు మరో పెద్ద ప్లస్ అవుతుందని భావిస్తున్నారు.

ఇదిలా ఉండగా, ఈ సినిమాలో ఒక స్పెషల్ మాస్ సాంగ్ ఉండబోతుందనే వార్తలు ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. సాధారణంగా బుచ్చిబాబు సినిమాల్లో పాటలకు మంచి ప్రాధాన్యం ఉంటుంది. ముఖ్యంగా ప్రేక్షకులను ఆకట్టుకునే మాస్ పాటలు ఆయన స్టైల్. ఈ స్పెషల్ సాంగ్‌లో రామ్ చరణ్‌తో కలిసి ఎవరు డ్యాన్స్ చేస్తారు అనే విషయంపై చాలా రోజులుగా చర్చ జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం ఈ అవకాశం మృణాల్ ఠాకూర్‌కి వచ్చినట్లు తెలుస్తోంది. 'సీతారామం', 'హాయ్ నాన్న' సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన మృణాల్, ఇప్పుడు మొదటిసారి మాస్ సాంగ్‌లో కనిపించబోతుందనే వార్తలు ఫ్యాన్స్‌లో ఆసక్తిని పెంచుతున్నాయి. ఇటీవల ఆమె నటించిన మరో సినిమాపై రామ్ చరణ్ ప్రశంసలు కురిపించడం కూడా ఈ వార్తలకు మరింత బలం చేకూర్చింది. ఇక ఏ ఆర్ రెహమాన్ అందించిన ఈ మాస్ ట్యూన్ థియేటర్లలో ప్రేక్షకులను ఉర్రూతలూగించేలా ఉంటుందని సినీ వర్గాలు చెబుతున్నాయి.



# విష్ణుప్రియ దారిలోనే మరికొందరు..



నటి, యాంకర్ విష్ణుప్రియ దారినే సెలబ్రిటీలు కొందరు ఫాలో అవుతున్నారు. రీసెంట్‌గా విష్ణుప్రియ తన ఇన్‌స్టాగ్రామ్‌లో అసభ్యకర ఫొటోలను షేర్ చేస్తూ, సబ్‌స్క్రిప్షన్ పేరుతో డబ్బు వసూలు చేస్తున్నట్లుగా, విజయవాడకు చెందిన ఏఐఎస్ఎఫ్ నాయకులు కొందరు.. ఆమెపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

నటి, యాంకర్ విష్ణుప్రియ దారినే సెలబ్రిటీలు కొందరు ఫాలో అవుతున్నారు. రీసెంట్‌గా విష్ణుప్రియ తన ఇన్‌స్టాగ్రామ్‌లో అసభ్యకర ఫొటోలను షేర్ చేస్తూ, సబ్‌స్క్రిప్షన్ పేరుతో డబ్బు వసూలు చేస్తున్నట్లుగా, విజయవాడకు చెందిన ఏఐఎస్ఎఫ్ నాయకులు కొందరు.. ఆమెపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

విష్ణుప్రియ అసభ్యకర కంటెంట్‌తో జనాలను ఆకర్షిస్తూ, సబ్‌స్క్రిప్షన్ ఆప్షన్‌తో భారీగా డబ్బు సంపాదిస్తుందని, సబ్‌స్క్రిప్షన్ తీసుకున్న వాళ్లకి ఎక్స్‌క్లూజివ్ క్లిప్స్ అంటూ, కుర్రాళ్లను తప్పుదోవ పట్టిస్తుందనేది వారి వాదన. ఒక్క విష్ణు ప్రియ మాత్రమే కాదు, సోషల్ మీడియాలో సెర్చ్ చేస్తే, ఇలాంటి వారు చాలామందే ఉన్నారు. అవకాశాలు లేక కొందరు, అవసరం కోసం కొందరు.. ఇలా,ఈ మధ్యకాలంలో ఇన్‌కమ్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ బాటలో తెలుగు హీరోయిన్లు కూడా కొందరు నడిచేందుకు సిద్ధమవుతున్నట్లుగా సోషల్ మీడియాలో టాక్ నడుస్తోంది. సినిమా అవకాశాలు రాకపోతే ఏం చేస్తారు? తన టీమ్‌ని, ఫ్యామిలీని పోషించాలంటే మనీ అవసరం కాబట్టి.. ఇలాంటి పనులకు దిగుతున్నారని, ఇది వారికొక ఆదాయ మార్గంగా మారిందనేది, వీళ్లని ఫాలో అయ్యే వారి వాదన. ఎంత అవకాశాలు లేకపోతే మాత్రం.. ఇంతగా దిగజారాలా? అంతగా అయితే, ఇండస్ట్రీకి గుడ్ బై చెప్పి, పెళ్లి చేసుకుని హాయిగా జీవితాన్ని అనుభవించక, ఎందుకు నిత్యం వార్తల్లో నిలవడం అంటూ.. ఇలాంటి వారికి కొందరు హితబోధ చేస్తున్నారు. నిజమే, అలా కూడా చేయవచ్చు కానీ, ఎవరికి ఎలాంటి అవసరాలు ఉన్నాయనేది? వాళ్లకి మాత్రమే తెలుసు. కాబట్టి పై నుంచి చూసి, జడ్జ్ చేయడం కూడా ఏమంత కరెక్ట్ కాదు. విష్ణుప్రియనే తీసుకుంటే.. ఈ వ్యవహారం బయటకు రాకముందు ఆమెకు ఉన్న ఫాలోయర్స్ కేవలం వందల్లోనే. కానీ, ఎప్పుడైతే కేసుల వరకు వెళ్లిందో.. సడెన్‌గా ఆమెను ఫాలో అయ్యే వారి సంఖ్య వేలకు మారింది. కొన్నిసార్లు ఇలాంటి కేసులు కూడా వారిని మరింత ఫేమస్ చేస్తాయనేది, విష్ణుప్రియ వ్యవహారంలో నిరూపితమైంది. ఇంతకు ముందు బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ రూపంలో వీరికి అదనపు ఆదాయం లభించేది. ఇప్పుడది లేదు. అందుకే, సబ్‌స్క్రిప్షన్ పేరుతో వారి శరీరాన్నే ఆదాయంగా చేసుకోవాలని భావిస్తున్నారు. మరి ఎంతకాలం ఇది సాగుతుందో, పోలీసులు దీనిపై ఎలాంటి యాక్షన్ తీసుకుంటారనేది మాత్రం చూడాల్సి ఉంది.

# మే 1న జెట్లీ ఆగమనం..



కమెడియన్ సత్య హీరోగా నటిస్తున్న సినిమా 'జెట్లీ'. 'మత్తు వదలరా' ఫేమ్ రితేష్ రాణా దర్శకత్వంలో ఈ సినిమాను చిరంజీవి (చెర్రీ), హేమలత పెద్దామల్లు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ప్రెజెంటర్‌గా వ్యవహరిస్తోంది.

ఏప్రిల్ 30న రావాల్సిన రామ్ చరణ్ 'పెద్ది' సినిమా జూన్‌కు వాయిదా పడడంతో ఇప్పుడీ సినిమాను మే 1న విడుదల చేస్తున్నారు. అయితే మే 1వ తేదీన తరుణ్ భాస్కర్ 'గాయపడ్డ సింహం' సినిమా కూడా విడుదల కాబోతోంది. ఇక 'జెట్లీ' మూవీ విషయానికి వస్తే ఈ సినిమాతో మిస్ యూనివర్స్ ఇండియా రియా సింఘా హీరోయిన్‌గా టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుండి వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్స్, ఫన్ గ్లింప్స్, సత్య ఈజ్ నాట్ జెట్లీ ప్రమోషనల్ సాంగ్‌కు మంచి స్పందన లభించింది.

తాజాగా మేకర్స్ రిలీజ్ డేట్‌ను ప్రకటించడం విశేషం. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో సత్య, వెన్నెల కిశోర్ యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో డైనమిక్‌గా నడుస్తూ వస్తుండటం ఆకట్టుకుంటోంది. ఈ సినిమాకు కాలభైరవ సంగీతాన్ని అందించారు.

# సిద్ధార్థ్-అదితి ప్రేమకథ మరోసారి వైరల్

## పుట్టినరోజు శుభాకాంక్షలతో ఆకట్టుకున్న స్టార్ జంట



టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా నిలిచిన స్టార్ జంట సిద్ధార్థ్ – అదితి రావు హైదరి మరోసారి సోషల్ మీడియాలో చర్చనీయాంశమయ్యారు. ప్రేమతో ప్రారంభమైన వీరి బంధం వివాహంతో మరింత బలపడగా, పెళ్లి తర్వాత కూడా ఈ జంట అన్యోన్యతతో అభిమానులను ఆకట్టుకుంటోంది. పెళ్లి తర్వాత వీరిద్దరూ తమ వ్యక్తిగత జీవితాన్ని ఎంతో హుందాగా, సంతోషంగా గడుపుతున్నారు. ముఖ్యంగా సిద్ధార్థ్ తన భార్య అదితిపై చూపించే ప్రేమ, గౌరవం తరచూ ప్రజల్లో చర్చకు దారి తీస్తోంది. పబ్లిక్ ఈవెంట్లు, ఇంటర్వ్యూలలో కూడా అదితి గురించి మాట్లాడటం ద్వారా ఆమెకు తన జీవితంలో ఉన్న ప్రాధాన్యతను వెల్లడిస్తున్నాడు. సిద్ధార్థ్ పుట్టినరోజు సందర్భంగా అదితి చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఎంతో ప్రత్యేకంగా ఆయనను "మ్యానికార్న్" అంటూ పిలుస్తూ చేసిన శుభాకాంక్షలు అభిమానులను ఆకట్టుకున్నాయి. ఈ పిలుపు వెనుక వారి మధ్య ఉన్న ప్రత్యేక అనుబంధం, ప్రేమను ప్రతిబింబిస్తోందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. అదితి తన పోస్ట్‌లో సిద్ధార్థ్‌ను సూర్యుడితో పోలుస్తూ, "నా జీవితానికి వెలుగు నీవే, నా నవ్వుల వెనుక కారణం నీవే" అంటూ భావోద్వేగంగా వర్ణించారు. ఆమె షేర్ చేసిన అందమైన ఫోటోలు ఈ జంట మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత స్పష్టంగా చూపించాయి. ఈ పోస్ట్ చూసిన అభిమానులు, సినీ ప్రముఖులు సిద్ధార్థ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ జంట ఇలాగే కలకాలం సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నారు. సంప్రదాయబద్ధంగా ఒక పురాతన ఆలయంలో వివాహం చేసుకున్న ఈ జంట, గ్లామర్ ప్రపంచానికి అతీతంగా నిజ జీవితంలోనూ ఆదర్శ దంపతులుగా నిలుస్తున్నారు. ఒకరినొకరు అర్థం చేసుకుంటూ, గౌరవించుకుంటూ ముందుకు సాగుతున్న వీరి బంధం అనేక మందికి స్ఫూర్తిగా నిలుస్తోంది. కెరీర్ విషయానికి వస్తే, అదితి ప్రస్తుతం 'పరివారిక్ మనురంజన్', 'లయనెస్' వంటి హిందీ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. మరోవైపు సిద్ధార్థ్ 'పరమ్ సుందరి' తర్వాత 'వివాన్ -- ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' సినిమాలో నటిస్తున్నారు. అయితే ఇటీవల ఆయనకు అవకాశాలు కొంత తగ్గినప్పటికీ, తనదైన శైలిలో మళ్లీ రీ-ఎంట్రీ ఇవ్వాలని అభిమానులు ఆశిస్తున్నారు.

# 'హాయ్ నాన్న' దర్శకుడితో విజయ్ దేవరకొండ..




## క్రేజీగా అనౌన్స్‌మెంట్ పోస్టర్!

టాలీవుడ్ రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ తన తదుపరి చిత్రాన్ని 'హాయ్ నాన్న' ఫేమ్ యువ దర్శకుడు శౌర్యువ్‌తో చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రూపొందుతున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రం కోసం ప్రపంచ స్థాయి సాంకేతిక నిపుణులను రంగంలోకి దించుతున్నట్లు విజయ్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ భారీ యాక్షన్ అడ్వెంచర్ కోసం హాలీవుడ్ విజువల్ ఎఫెక్ట్స్ నిపుణుడు ఎరిక్ డర్ట్స్, అంతర్జాతీయ సినిమాటోగ్రాఫర్ అలెజాండ్రో మార్టినెజ్, ప్రముఖ ఎడిటర్ ప్రవీణ్ ఆంటోనీ, ఆర్ట్ డైరెక్టర్ సురేష్ సెల్వరాజన్ మరియు కాస్ట్యూమ్ డిజైనర్ సచిన్ లోవలేకర్ వంటి హేమాహేమీలు పనిచేయబోతున్నారు. 'ఖుషి' చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందించిన హేషమ్ అబ్దుల్ వహాబ్ ఈ సినిమాకు కూడా బాణీలు కడుతున్నాడు. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ భావోద్వేగంగా స్పందిస్తూ, శౌర్యువ్ అద్భుతమైన ఊహాశక్తితో తెరకెక్కుతున్న ఈ సినిమా చాలా సవాల్‌తో కూడుకున్నదని, దీనికోసంతన శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. శౌర్యువ్ మొదటి చిత్రం 'హాయ్ నాన్న' క్లాస్ మూవీగా గుర్తింపు పొందగా, ఈ కొత్త చిత్రం దానికి పూర్తి భిన్నంగా భారీ యాక్షన్ ఎపిసోడ్లతో గ్లోబల్ స్థాయిలో ఉండబోతోందని చిత్ర బృందం వెల్లడించింది.

Printer, Published and Owned by AMBATI PUBLICATIONS at H.No. 8-3-214, Mallikarjun Nagar, Godavarikhani, Dist. Peddapalli. Telangana State - 505 209."
Printers : Ganesh Offset Printers, Godavarikhani. Editor: P. Ramakrishna, RNI No. TELTEL/2021/02031, email : yadavpolaveni123456@gmail.com, Mobile : 7396644411